క్లుప్తంగా

మద్యం దుకాణాల తనిఖీ



వర్ధన్నపేట : పట్టణ కేంద్రంలోని పలు మద్యం దుకాణాలను ఎక్సైజ్ ఎస్సై సువర్ణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిబంధనల ప్రకారం స్టాక్ నిల్వలు, లేబుళ్లను పరిశీలించిన ఆమె నిర్వాహకులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఎక్సైజ్ అధికారులు సూచించిన సమయాల్లోనే మద్యం అమ్మాలన్నారు. అనుమతులు లేకుండా ఎలాంటి మద్యం విక్రయించరాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వాహనాలు..


నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం శివారు జయముఖి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో శనివారం నర్సంపేట–నెక్కొండ ప్రధాన రహదారిపై నర్సంపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో నగదు రవాణా జరుగుతోందన్న సమాచారం మేరకు ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నట్లు నెక్కొండ సీఐ హథీరాం తెలిపారు. నర్సంపేట ఎస్సై రమేశ్, చెన్నారావుపేట ఎస్సై తోట మహేందర్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన జగన్నాథపల్లి గ్రామస్తులు



రాయపర్తి : మండలంలోని జగన్నాథపల్లి గ్రామస్తులు శనివారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడెల్లి శ్రీలతశ్రీనివాస్, బద్దం రంగారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, దేదావత్ వెంకన్న, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో వైద్యశిబిరం



నెక్కొండ : సీజనల్ వ్యాధుల బారిన పడకుండా గ్రామాల్లో ముందస్తుగా వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని అలంకానిపేట పీహెచ్‌సీ వైద్యాధికారి అరుణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని నాగారం సబ్ సెంటర్‌లో శనివారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. గ్రామ పల్లె దవఖానా వైద్యులు సుధ పలువురిని పరీక్షించామని తెలిపారు. ఇందులో 32 మందికి డెంగీ, మలేరియా లక్షణాలు ఉండడంతో రక్త నమూనాలను సేకరించి, ల్యాబ్‌కు పంపామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జల్లె సుదర్శన్, సూపర్‌వైజర్ రాజు, సిబ్బంది వినోద, ప్రవళిక, ఆశ కార్యకర్తలు అరుణ, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో..

ఐనవోలు : మండలంలోని పున్నేలు గ్రామంలో వృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్యసేవల ఆరోగ్య శిబిరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ విజయ్ చందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటీస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో వయో వృద్ధులకు ఇంటివద్దనే సేవలందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందించడం జరుగుతుందన్నారు.

యూత్ కార్యవర్గం ఎన్నిక



రాజశేఖర్, అధ్యక్షుడు

ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేటలో శ్రీ చైతన్య యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెవ్వాల రాజశేఖర్, ఉపాధ్యక్షుడిగా చింతల శ్రావణ్, ప్రధాన కార్యదర్శిగా గోనె మహేష్, సహాయ కార్యదర్శిగా ఓడపెల్లి సునీల్, కన్వీనర్‌గా తోట రవి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, దామోదర్, చంద్రమౌళి, మురళీ, బాలాజీ శివ, పవన్, రాజు, విజేందర్ పాల్గొన్నారు.

నెక్కొండ గౌడ సంఘం..



కక్కెర్ల నాగయ్య, అధ్యక్షుడు

నెక్కొండ : మండల కేంద్రంలో శనివారం గౌడ సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించినట్లు ఆ సంఘం ఉపాధ్యక్షుడు కక్కెర్ల ధర్మయ్య తెలిపారు. పట్టణ అధ్యక్షుడిగా కక్కెర్ల నాగయ్య, ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ శ్రీనివాస్, కోశాధికారిగా బూరగాని కొమురయ్య, సభ్యులుగా కారింగుల మధు, కదురు రాము, గడ్డం శ్రీనివాస్, పలుసం ముత్తయ్య, గడ్డం ఉప్పలయ్య, బత్తిని వెంకన్న, మూసిన మాధవ్ ఎన్నికయ్యారని పేర్కొన్నారు. నాగయ్య మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధికి పాటుపడుతానన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



సంగెం: తీగరాజుపల్లిలో పోషణ మాసోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి

సంగెం : గర్భిణులు, బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తీగరాజుపల్లిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవంలో భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆకు కూరలు, పాలు, పండ్లు, గుడ్లు వంటి సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శ్రీదేవి, సర్పంచ్ కర్జుగుత్త రమ, ఎంపీటీసీ రంగరాజు నర్సింహస్వామి, జిల్లా కోఆర్డినేటర్ కార్తిక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమాదేవి, ఏఎన్‌ఎం సునంద, మారి సంస్థ ప్రతినిధి రమ, అంగన్‌వాడీ టీచర్లు స్వర్ణలత, మాధవి, కాపులకనిపర్తి సెక్టార్ అంగన్‌వాడీ టీచర్లు రమ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : మండలంలోని అక్కల్‌చెడ శివారు హర్యా తండా అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలు, పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తూటి పావని, సూపర్‌వైజర్ రాధతో కలిసి అన్నప్రాసన, సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్వరూపరాణి, కవిత, సరిత, ఆయాలు, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి: మైలారం అంగన్‌వాడీ కేంద్రంలో..



చెన్నారావుపేటలో..

పోషణ మాసోత్సవాలు

రాయపర్తి : మండలంలోని మైలారం అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం పోషణమాస కార్యక్రమాలను నిర్వహించినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.సత్యవతి తెలిపారు. ఈ సందర్భంగా తల్లులు, గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించామన్నారు. ప్రభుత్వం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీసెంటర్‌ల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మండలకేంద్రంలోని మండల సమాఖ్య భవనంలో పోషణమాసం గురించి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న, ఐకేపీ ఏపీఎం కిరణ్‌కుమార్, సీసీలు యాదగిరి, దేవేంద్ర, అనిత, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

బాలికలు చదువులో రాణించాలి



ఖానాపురం: అవగాహన సదస్సులో మాట్లాడుతున్న హరిత

ఖానాపురం : బాలికలు చదువులో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని డీహెచ్‌ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ హరిత అన్నారు. మండలంలోని అశోక్‌నగర్ కేజీబీవీలో శనివారం బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిట్రసీ సుజాత, అధ్యాపకులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు బాలికలను చదివించాలి

చెన్నారావుపేట : తల్లిదండ్రులు బాలికలను చదివించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని (డీహెచ్‌ఈడబ్ల్యూ) జెండర్ స్పెషలిస్ట్ హర్షిత అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై విద్యార్థినులకు జిల్లా సాధికారత బృందం అవగాహన కల్పించింది. సదస్సులో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, అధ్యాపకులు, తల్లిదండ్రులు, బాలికలు పాల్గొన్నారు.

వంచనగిరి మోడల్ స్కూల్‌లో..

గీసుకొండ : మండలంలోని వంచనగిరిలోని మోడల్ స్కూల్‌లో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు బేటీ బచావో బేటీ పడావోపై అవగాహన కల్పించారు. లింగ సమానత్వం, బాల్య వివాహాలు, సెల్‌ఫోన్ వినియోగంతో ప్రయోజనాలు, నష్టాలు, హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 181, 100, పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ పావని, జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు హాజరయ్యేలా చూడాలి



రాయపర్తి: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నోడల్ ఆఫీసర్ సుజన్‌తేజ



ఖానాపురం: నాజీతండాలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న చరణ్‌సింగ్

రాయపర్తి : విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మండల నోడల్ ఆఫీసర్ ఉండ్రాతి సుజన్‌తేజ సూచించారు. శనివారం మండలకేంద్రంతోపాటు గట్టికల్, మైలారం ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, మధ్యాహ్న భోజనం తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచేందుకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమాల్లో సర్పంచ్ చిన్నాల వనజలక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయులు అజ్మీరా ఉమాదేవి, గుడిశాల మల్లేశం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎన్‌ఓగా చరణ్‌సింగ్

ఖానాపురం : మండల నోడల్ ఆఫీసర్ (ఎంఎన్‌ఓ)గా ధర్మరావుపేట హైస్కూల్ హెచ్‌ఎం చరణ్‌సింగ్ నియమితులయ్యారు. అనంతరం చిలుకమ్మనగర్, నాజీతండా పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను, మధ్యాహ్న భోజన అమలు తీరును, పాఠశాల రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు.

‘శ్మశానవాటికపై రాజకీయం చేయొద్దు’

ఖానాపురం : రాజకీయ లబ్ధి కోసం శ్మశానవాటికను వినియోగించుకోవద్దని ఖానాపురం ఉపసర్పంచ్ మేడిద కుమార్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో శనివారం వార్డు సభ్యులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు అనేకసార్లు పాత శ్మశాన వాటికనే వినియోగిస్తామని తెలపలేదా అని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన ధర్నాలో ప్రజలతో కలిసి ఎందుకు పాల్గొనలేదన్నారు. శ్మశాన వాటికకు వెళ్లే దారిలో ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇప్పించారన్నారు. ప్రజలంతా ధర్నా చేసి సమస్యను పరిష్కరించుకునే సమయంలో సర్పంచ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేయడం హాస్యాస్పదమన్నారు. మిగతా సభ్యులతో కలిసి రావాలని, శ్మశాన వాటికను రాజకీయాల కోసం వాడుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. సమావేశంలో వార్డు సభ్యులు వేములపల్లి దమయంతి, గంగాపురం స్రవంతి, మైనోద్దిన్ పాల్గొన్నారు.

కూరగాయల సాగుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏపీఓ కుమార్‌గౌడ్

రాయపర్తి : మండలంలోని జింకురాం తండా గ్రామంలో శనివారం కూరగాయ పంటల సాగుపై అవగాహన కల్పించినట్లు ఉపాధి హామీ ఏపీఓ దొనికెన కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ.. ఉపాధి హామీ ఆధ్వర్యంలో పండ్లు, కూరగాయల మొక్కల పందిరి సాగుకు సబ్సిడీ ఉందన్నారు. సబ్సిడీ అవకాశంతోపాటు కూరగాయలు, పండ్ల మొక్కలను సాగు చేసి ఆర్థికాభివృద్ధిని సాధించాలని ఏపీఓ సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుందర్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ దస్రు నాయక్, ధూమ్‌సింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

రాయపర్తి : మండలంలోని పలు గ్రామాల్లో మృతిచెందిన వారి కుటుంబాలను శనివారం బీఆర్‌ఎస్ ఎన్నికల మండల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా శివరామపురం గ్రామానికి చెందిన కుక్కల సోమయ్య, చెడుపాక ఐలయ్య, చెడుపాక రాంనర్సయ్య, మొరిపిరాల జానమ్మబండ తండాకు చెందిన నేతావత్ లాలునాయక్, మొరిపిరాలకు చెందిన చిల్వేరు రామక్క మృతి చెందగా బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సర్పంచ్‌లు అనిరెడ్డి యాదమ్మ, వెంకట్‌రెడ్డి, చెడుపాక కుమారస్వామి, తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, ఉండాటి సతీష్, నాగపురి అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జగన్, చెడుపాక యాకయ్య, తాటికాయల రఘుపతి, చెడుపాక ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడిచెత్త సేకరణపై అవగాహన



మాట్లాడుతున్న అంగోత్ అరుణ

వర్ధన్నపేట : స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా పట్టణ పరిధిలో తడి, పొడిచెత్త సేకరణపై విద్యార్థులకు, ప్రజలకు మున్సిపల్ చైర్‌పర్సన్ అంగోత్ అరుణ అవగాహన కల్పించారు. ఈ మేరకు శనివారం పట్టణంలో పలు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద విగ్రహం వద్ద తడి, పొడిచెత్తను వేరు చేసి, ఏ విధంగా వేరు వేరు రంగుల డబ్బాల్లో వేయాలో ప్రాక్టికల్‌గా చూపించి వివరించారు. అలాగే చెత్తను వేరు చేసే ప్రక్రియకు సంబంధించిన బ్రోచర్లు విడుదల చేసి ప్రజలకు పంపిణీ చేశారు. అదేవిధంగా స్వచ్ఛ ఆటో సేకరించే చెత్తను పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. మానవ హారం నిర్వహించి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అంగోత్ అరుణ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్–2023లో మెరుగైన ర్యాంకు కోసం అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జోనా, వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి, మున్సిపల్ ఉద్యోగులు, రిసోర్స్ పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం అందించాలి



రైతులతో మాట్లాడుతున్న ఎస్సై మహేందర్



వర్ధన్నపేట: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం శివారులో నర్సంపేట–నెక్కొండ ప్రధాన రహదారిపై ముగ్దుంపురం రైతులు శనివారం ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న చెన్నారావుపేట ఎస్సై తోట మహేందర్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంటలకు నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం నర్సంపేట వ్యవసాయాధికారులను పిలిపించి రైతుల సమస్యను పరిష్కరించాలని సూచించారు. అనంతరం నష్టపోయిన రైతుల వివరాలను ఏఈఓ సింధుకు అప్పగించారు. త్వరలోనే సమస్యను పరిష్కరించేలా చూస్తామని చెప్పడంతో రైతులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో ముగ్దుంపురం ఎంపీటీసీ చీకటి స్వరూప ఓదయ్య, చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ గోపి నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమారస్వామి, సరాన్, అల్లి అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పంట వేయని వారికి పరిహారమా?

వర్ధన్నపేట : పంట వేయని వారికి, అధికార పార్టీ నాయకులకు పరిహారం చెక్కులు అందించారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సెల్ విభాగం నాయకులు శనివారం మండల వ్యవసాయ అధికారి రాంనర్సయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుజ్జ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. వందల ఎకరాల్లో పంట నష్టం జరిగితే వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యంగా గ్రామాల్లో పర్యటించి నష్టాన్ని సరిగా నమోదు చేయలేదన్నారు. పంట నమోదులో లోపాలతో రైతులు పరిహారం అందక నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీకి చెందిన నాయకులకు మాత్రం పంట వేయకుండానే వారికి ఉన్న భూ విస్తీర్ణం మొత్తానికి పంట నష్టం వచ్చిందని ఆరోపించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, ఎంపీపీ సూచించిన వారికే పంట నష్టపరిహారం రావడం దురదృష్టకరం అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో సైతం నాయకుల జోక్యం వర్ధన్నపేట నియోజకవర్గంలో అధికమవుతుందని మండిపడ్డారు. ప్రభుత్వం ఉన్నతాధికారులతో విచారణ చేయించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

నెక్కొండ : మండల కేంద్రానికి చెందిన కొట్టం సమ్మయ్య (56) అనారోగ్యంతో మృతి చెందినట్లు జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ రాజు తెలిపారు. నెక్కొండ రైల్వే ప్లాట్‌ఫాంపై శనివారం ఉదయం సమ్మయ్య మృతదేహం ఉందన్న సమాచారం మేరకు శవ పంచనామా చేశామని ఆయన పేర్కొన్నారు. మృతుడి కుమారుడు రవికుమార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించి, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. మృతుడికి భార్య రజిత, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

కారు ఢీ.. బాలుడికి గాయాలు

వర్ధన్నపేట : కారు ఢీకొని బాలుడికి తీవ్ర గాయాలైన సంఘటన వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని నీలగిరి స్వామి తండా వద్ద వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన అజ్మీరా సంతోష్ రోడ్డు దాటుతుండగా ఖమ్మం వైపు నుంచి అతివేగంగా వచ్చిన కారు బాలుడిని ఢీకొట్టింది. దీంతో సంతోష్ నడుముకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు అతన్ని ఆస్పత్రికి తరలించారు. కాగా డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

పశువులను కాపాడుకోవాలి



పశువుకు చికిత్స అందిస్తున్న వైద్యాధికారి రాజు

సంగెం : పశు వైద్యుల సూచనలు, సలహాలతో రైతులు తమ పాడి పశువులను కాపాడుకోవాలని మండల పశు వైద్యాధికారి వల్లె రాజు అన్నారు. శనివారం మండలంలోని నార్లవాయిలో పాడిపశువులకు వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోడూరి రజిత, గోపాల మిత్ర సూపర్‌వైజర్ ముజ్జిగ అనిల్, గోపాల మిత్రలు కమలాకర్, బాబు, వీరేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు



వర్ధన్నపేట: కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



చెన్నారావుపేట ప్రధాన సెంటర్‌లో వినాయకుడికి పూజ చేస్తున్న భక్తులు

జిల్లా వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నర్సంపేట, వర్ధన్నపేట పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి మహిళలు సౌభాగ్యలక్ష్మి కుంకుమ పూజలు నిర్వహించారు. శనివారం ఆరో రోజు కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతుల వద్ద అన్నదానం నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



నెక్కొండ: సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



రాయపర్తి: పన్యానాయక్‌తండాలో..



ధర్మారంలో పూజ చేస్తున్న ఎలిగేటి రమాదేవి-వీరస్వామి తదితరులు



దుగ్గొండి: గిర్నిబావిలో..



నర్సంపేట: 10వ వార్డులో..



నల్లబెల్లి: పూజ చేస్తున్న ఎంపీపీ దంపతులు



నర్సంపేట: 11వ వార్డులో..

అంగన్‌వాడీలు సమ్మె విరమించాలి

ఐనవోలు : అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలను పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దృష్టికి తీసుకువెళ్తానని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద గత కొద్ది రోజులుగా అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె చేస్తున్నారు. శనివారం మార్నేని రవీందర్‌రావు వారి వద్దకు వెళ్లి అంగన్ వాడీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, చిన్నారులకు అందే పలు సేవలకు ఇబ్బందులు ఏర్పడుతున్న దృష్ట్యా సమ్మె విరమించాలని కోరారు. ఇప్పటికే పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం జీఓ వెలువరించిన విషయాన్ని వారికి గుర్తుచేశారు. ఆందోళన విరమించి ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. డీసీసీబీ వెంట మండల సీనియర్ నాయకుడు జోజిరెడ్డి తదితరులు ఉన్నారు.